ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.17.06.2025 సమయం.12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. కెనడాలోని కననాస్కిస్‌లో ఈ రోజు సాయంత్రం జరిగే G-7 శిఖరాగ్ర సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొంటారు.
2. దేశంలోని వివిధ ప్రాంతాల్లో రెండు వేల డ్రైవింగ్ శిక్షణ కేంద్రాలను ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.
3. ఈ రోజు ప్రపంచ కరువు నివారణ దినాన్ని పాటిస్తున్నారు.
4. కర్ణాటక, కొంకణ్, గోవాలోని కొన్ని ప్రాంతాల్లో వచ్చే రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

------------------------

**PM – CANADA**

కెనడాలోని కననాస్కిస్‌లో ఈ రోజు సాయంత్రం జరిగే G-7 శిఖరాగ్ర సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొంటారు. G-7 శిఖరాగ్ర సమావేశంలో ప్రధానమంత్రి పాల్గొనడం ఇది వరుసగా 6వ సారి. కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ ఆహ్వానం మేరకు రెండు రోజుల కెనడా పర్యటనలో నరేంద్ర మోదీ ఈ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొంటారు. ఈ సందర్భంగా అనేక ద్వైపాక్షిక సమావేశాలను నిర్వహిస్తారు. ఇంధన భద్రత, AI-శక్తి సాంకేతికత, ఆవిష్కరణలతోసహా కీలక ప్రపంచ అంశాలపై G-7 దేశాల నాయకులు, ఇతర ఆహ్వానిత దేశాలు, అంతర్జాతీయ సంస్థల అధిపతులతో మోదీ అభిప్రాయాలను పంచుకుంటారు. ఆర్థికంగా అభివృద్ధి చెందిన ప్రపంచ దేశాలు ఫ్రాన్స్, యునైటెడ్ స్టేట్స్, బ్రిటన్, జర్మనీ, జపాన్, ఇటలీ, కెనడా, యూరోపియన్ యూనియన్ దేశాలు జి-7 సదస్సులో పాల్గొంటాయి. ప్రపంచ

ఆర్థిక భౌగోళిక సమస్యలపై ప్రతి ఏటా ఈ జి-7 సదస్సులో చర్చించడం ఆనవాయితీగా వుంది.

**NSD**

---------------------------------

**GADKARI – ROAD**

దేశంలోని వివిధ ప్రాంతాల్లో రెండు వేల డ్రైవింగ్ శిక్షణ పాఠశాలలను ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. న్యూఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ మాట్లాడుతూ.. దేశంలోని వెనుకబడిన, గిరిజన ప్రాంతాలలో ఈ శిక్షణ పాఠశాలలను ప్రారంభించనున్నట్లు, దీనివల్ల యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. దేశంలో దాదాపు 22 లక్షల మంది డ్రైవర్ల కొరత ఉందని, ఈ శిక్షణ పాఠశాలలు నైపుణ్యం కలిగిన డ్రైవర్ల కొరతను తీర్చడంలో సహాయపడతాయని అన్నారు.

**----------- బైట్ నితీస్ గడ్కరీ ---------**

**NSD**

---------------------------------

**REV. TRUMP - TEHRAN**

ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో టెహ్రాన్‌ను వెంటనే ఖాళీ చేయాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కోరారు. ఇరాన్ రాజధానిలో దాదాపు 10 మిలియన్ల మంది నివసిస్తున్నారు. ఇరానియన్లు వెంటనే టెహ్రాన్‌ను ఖాళీ చేయాలని ట్రంప్ పిలుపునివ్వడం ఇరాన్ దౌత్య చర్చల్లోకి ప్రవేశించాల్సిన అత్యవసరాన్ని సూచిస్తుందని వైట్ హౌస్ అధికారి ఒకరు తెలిపారు. ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య పెరుగుతున్న వివాదం కారణంగా ట్రంప్ – కెనడాలో జరిగే G7 శిఖరాగ్ర సదస్సు పర్యటనను కుదించుకున్నట్లు వైట్ హౌస్ ప్రకటించింది. కాగా గత కొన్ని రోజులుగా ఇజ్రాయెల్ తీవ్రమవుతున్న వైమానిక దాడులను అంతం చేయడానికి జోక్యం చేసుకుని సహాయం చేయాలని ఇరాన్ అమెరికాను కోరింది.

**NSD**

---------------------------------

**GUJARAT - DNA TEST**

అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో మరణించిన వారిలో 125 మందిని DNA పరీక్షల ద్వారా గుర్తించినట్లు - గుజరాత్ ఆరోగ్య శాఖ మంత్రి రుషికేష్ పటేల్ తెలిపారు. వీరిలో 83 మంది మృతదేహాలను ఇప్పటికే బాధితుల కుటుంబాలకు అప్పగించారు. మిగిలిన మృతదేహాల DNA పరీక్షలు పూర్తయిన తర్వాత వారి కుటుంబాలకు అప్పగిస్తామని మంత్రి తెలిపారు. ఇదిలా ఉండగా, విమాన ప్రమాదంలో మరణించిన వారిలో ఒకరైన మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ అంత్యక్రియలు నిన్న సాయంత్రం రాజ్‌కోట్‌లో ప్రభుత్వ లాంఛనాలతో ముగిశాయి.

**NSD**

---------------------------------

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

--------------------------

**WORLD DAY TO COMBAT DESERTIFICATION**

ఈ రోజు ప్రపంచ కరువు నివారణ దినాన్ని పాటిస్తున్నారు. "భూమిని పునరుద్ధరించండి.. అవకాశాలను వినియోగించండి అనేది" ఈ సంవత్సరం ఇతివృత్తంగా ఉంది. భూమిని పునరుద్ధరించడం వల్ల - ఉపాది అవకాశాలు పెరుగుతాయి, ఆహారం, నీటి భద్రత కలుగుతుంది. తద్వారా వాతావరణ సమతుల్యత ఏర్పడి ఆర్థికాభివృద్ధి జరుగుతుంది.

**NSD**

---------------------------------

**IMD-WEATHER**

కర్ణాటక, కొంకణ్, గోవాలోని కొన్ని ప్రాంతాల్లో వచ్చే రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్, మహారాష్ట్ర, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాలలోని కొన్ని

ప్రాంతాలలో కూడా రాబోయే రెండు, మూడు రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరమ శాఖ పేర్కొంది.

**NSD**

---------------------------------

**HOCKEY**

లండన్‌లోని లీ వ్యాలీ హాకీ & టెన్నిస్ సెంటర్‌లో ఈ రోజు, రేపు జరిగే FIH హాకీ ప్రో లీగ్‌లో భారత మహిళల జట్టు - అర్జెంటీనాతో ఆడుతుంది.

**NSD**

---------------------------------

**GOVT-CENSUS**

16 వ జన గణనకు గెజిట్ నోటిఫికేషన్ను కేంద్ర ప్రభుత్వం నిన్న విడుదల చేసింది. లదాఖ్ కేంద్రపాలిత ప్రాంతం జమ్మూ కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ లో మంచు కురిసే ప్రాంతాల్లో మినహా దేశంలో ఇతర అన్ని ప్రాంతాల్లోనూ 2027 మార్చి 1వ తేదీ నుంచి జన గణన ప్రారంభమైనట్లు రెఫరెన్స్ తేదీని నిర్ధారించినట్లు హోం మంత్రిత్వ శాఖ విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ లో పేర్కొంది. తొలి దశలో ప్రతి ఇంటి గణనను చేపట్టి, ఆ ఇంటి స్థితిగతులను, ఆస్తులను, సౌకర్యాల వివరాలను సేకరిస్తారు. రెండవ దశలో జనాభా గణన, ప్రతి ఇంట్లో ఒక్కొక్కరి ఆర్థిక, సామాజిక, తదితర వివరాలను సేకరిస్తారు. 34 లక్షల ఇన్యూమరేటర్లు, సూపర్ వైజర్లు, లక్షా 30 వేల జనాభా గణన సిబ్బందిని వినియోగిస్తారు. మొబైల్ అప్లికేషన్ ను ఉపయోగించి డిజిటల్ రూపంలో జనాభా లెక్కలు చేపడతారు.

**NSD**

---------------------------------

**BIHAR-SHIVRAJ**

నరేంద్ర మోదీ ప్రభుత్వం సబ్ కా సాత్, సబ్ కా వికాస్ అనే సూత్రంపై పనిచేస్తోందని, జనాభా లెక్కలతో పాటు కుల గణనను నిర్వహించాలనే నిర్ణయం దీనికి నిదర్శనమని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు బుధు నోనియా శత జయంతి సందర్భంగా పాట్నాలో జరిగిన ఒక కార్యక్రమంలో చౌహాన్

ప్రసంగిస్తూ... జనాభా లెక్కల నోటిఫికేషన్ జారీ అయిందని, తేదీలను కూడా మోడీ ప్రభుత్వం ప్రకటించిందని చెప్పారు. సర్వే తర్వాత ఇళ్లు లేని వారందరికీ పక్కా ఇళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు. మహిళలకు సాధికారత, స్వావలంబన కల్పించడం కోసం ఎన్డీఏ ప్రభుత్వం చేపట్టిన లఖ్పతి దీదీ కార్యక్రమ విజయాలను కూడా చౌహాన్ ప్రస్తావించారు.

**NSD**

---------------------------------

**AP-YOGANDHRA 2025**

నెల రోజుల పాటు కొనసాగే యోగాఆంధ్ర 2025 ప్రచారంలో భాగంగా, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వాడపల్లిలోని చారిత్రాత్మక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో యోగా కార్యక్రమం జరిగింది. యోగాను సమగ్ర ఆరోగ్య సాధనగా ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రదర్శిస్తున్న నిబద్ధతను ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కేంద్ర ఆయుష్ శాఖ పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దార్శనికత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలకు అనుగుణంగా జిల్లావ్యాప్తంగా యోగాఆంధ్ర ప్రచారాన్ని ఉత్సాహంతో నిర్వహిస్తున్నారు.

**NSD**

---------------------------------

**VP-PUDUCHERRY VISIT**

జాతీయ భద్రతకు సంబంధించిన అంశాలు - రాజకీయ అనుబంధాలు, ప్రయోజనాలకు అతీతంగా ఉంటాయని ఉప రాష్ట్రపతి జగదీప్ ధంఖర్ అన్నారు. పుదుచ్చేరిలో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ ఉప రాష్ట్రపతి..... మనదేశం ఇటీవల చేపట్టిన ఆపరేషన్ సిందూర్ గురించి ధన్కర్ ప్రస్తావిస్తూ... ఈ సైనిక చర్య విజయానికి, సంయమనానికి ప్రపంచ గుర్తింపు లభించిందని అన్నారు. ప్రపంచ వేదికపై భారత్ స్థానాన్ని వివరించడంలో వివిధ రాజకీయ పార్టీలు ప్రదర్శించిన ఐక్య వైఖరిని ఆయన ఈ సందర్భంగా ప్రశంసించారు.

**NSD**

---------------------------------

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి సాయంత్రం 7 గంటల 05 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

-------------------------

Prime Minister Narendra Modi will participate in the G-7 Summit at Kananaskis, Canada this evening. This would be his 6th consecutive participation in the G-7 Summit. During the two day visit to Canada at the invitation of Canadian Prime Minister Mark Carney, Mr Modi will also hold several bilateral meetings at the sidelines of the Summit. He will exchange views with leaders of G-7 countries, other invited outreach countries and Heads of International Organisations on crucial global issues. These issues include energy security, technology and innovation, particularly the AI-energy nexus and Quantum-related issues.

**<><><>**

Government has decided to open two thousand driving training schools in various parts of the country. Speaking at an event in New Delhi, Union Minister of Road Transport and Highways Nitin Gadkari said that these training schools will be opened in backward and tribal areas of the country which will generate employment opportunities for youth.

**[S/B -NITIN GADKARI - 30 SECS]**

**<><><>**

World Day to Combat Desertification and Drought is being observed today globally. The theme for this year is - "Restore the land. Unlock the opportunities", which shines a light on how restoring nature's foundation-land-can create jobs, boost food and water security, support climate action and build economic resilience.

**<><><>**

India Meteorological Department has forecast very heavy rainfall at isolated places over Karnataka, Konkan and Goa till Thursday. Parts of Kerala, Tamil Nadu Puducherry, Karaikal, Maharashtra, Odisha, Chhattisgarh, Jharkhand, Uttarakhand, and Northeastern states are also expected to witness heavy to very heavy rain during the next two to three days.

**<><><>**

In the FIH Hockey Pro League, the Indian Women's Team will play

against Argentina at the Lee Valley Hockey & Tennis Centre in London today and tomorrow.

**<><><>**

**SHUKLA::ANJALI MP-I 17.06.2025**

**GUJARAT - DNA TEST**

Gujarat Health Minister Rushikesh Patel has announced that 125 victims of Ahmedabad plane crash have been identified via DNA test till last night. Of these, 83 mortal remains have already been handed over to the families of the victims. In a social Media post, the Minister said that the remaining mortal remains will be released shortly after due process and necessary identification protocols are completed. The state government, in collaboration with central agencies, has been expediting the forensic and legal formalities to ensure timely closure for the grieving families.

Meanwhile, the last rites of former Chief Minister Vijay Rupani, one of the victims of the plane crash, were performed at Rajkot yesterday evening with state honours.

**APARNA**

**DESAI-KHUNT/AHMEDABAD/MAIL/0630**

**SHUKLA MP-II 17.06.2025**

**REV. TRUMP - TEHRAN**

US President Donald Trump has urged everyone to immediately evacuate Tehran amid rising tensions between Iran and Israel. US President, however, did not elaborate. Nearly 10 million people live in the Iranian capital. Trump wrote on Truth Social that Iran cannot have a nuclear weapon. A White House official said President Trump’s call for Iranians to immediately evacuate Tehran highlights the urgent need for Iran to enter diplomatic talks. **White House has announced that the US President will cut short his G7 visit to Canada due to the escalating conflict between Israel and Iran.**

Meanwhile, head of the UN nuclear watchdog has confirmed major damage to Iran’s largest uranium enrichment facility. Iran has called on the United States to intervene and help bring an end to the aerial attacks, which have escalated over the past few days.

**NET/0725**